**SRI D. N. R. GOVERNMENT DEGREE COLLEGE FOR WOMEN**

**PALAKOL, WEST GODAVARI DISTRICT**.

# బౌద్ధ అవశేషములు, గుంటుపల్లి, జీలకర్ర గూడెం, పశ్చిమ గోదావరి జిల్లా.

## క్షేత్ర పర్యటన : FIELD TRIP- 20-12-2021



గుంటుపల్లి క్రీ.పూ. 3 -. 2 శతాబ్దాల నుండి క్రీ.పూ.5 -. 6 శతాబ్దాలకు చెందిన బౌద్ధ మత సంబంధమైన స్మారకములతో ప్రసిద్ధి చెందినది.




**<u>1 : గుహాలయాలు</u>** : క్రీ.పూ. 3. -. 2. శతాబ్దాలకు చెందిన ఈ చైత్యము అతి ప్రాచీనమైనది.వర్తులాకారముగా నున్న గుహ చివరి భాగమున స్థూపమును కలిగి యున్నది. స్థూపం చుట్టూ సన్నని ప్రదక్షిణా పదము గలదు.దీనిని ప్రస్తుతం ఈ ప్రాంత ప్రజలు ఆత్మలింగేశ్వర దేవాలయముగ పేర్కొనుచున్నారు.వర్తులాకారముగా గుమ్మటమును పోలియుండు దీని పైకప్పు నందు వాసములు చెక్కబడి ఉన్నాయి.ఈ చైతన్యము ముందు భాగమున గల కమానుపై గూడ వాసములు చెక్కబడినవి.ప్రాచీనకాలమున కఱ్రతో చేసిన కుటీరములను అనుకరించుటవలన అవసరములేకున్నను వాసములు చెక్కబడి వున్నాయి.ఈ గుహాలయాలు బీహారు లోని సుధామ,లోమాస్ ఋషి గుహాలయాలు తో పోల్చవచ్చును.



2 :. పెద్ద బౌద్ధ విహారము లేక ఆరామము :. ఇది ఇసుక రాతి కొండ అంచునందు వేరు వేరు పరిమాణములలో వరుసగా తొలచిన గదుల సముదాయము. ఈ గదుల యందు వర్షాకాలములో బౌద్ధ సన్యాసులు నివాసముండే వారు.ప్రతి గదికి ఒక ద్వారము దానికిరువైపులా కిటికీలున్నాయి.ఈ ద్వారాలపైన , కిటికీలపైన కామానులు చెక్కబడి ఉన్నాయి.ఈ గదుల నిర్మాణంలో అలంకరణకు ప్రాధాన్యత ఇవ్వనందున ఈ ఆరామము తొలి బౌద్ధులకాలమునాటిదని చెప్పవచ్చును. కొన్ని గదుల యందు వర్షపునీరు పోవుటకు సన్నని కాలువలను తొలిచియున్నారు.ఈ కాలువలద్వారా వర్షపునీరు విహారము వెనుక గల సహజసిద్ధమైన పగులు లోనికి ప్రవహిస్తుంది.



3 :  చిన్న బౌద్ధ విహారము లేక ఆరామము :  ఇది కొండపైభాగమున నున్న ఇసుక రాతి యందు తొలచిన ఐదు గదుల సముదాయము. కొన్ని గదులు మొదటగా నిర్మించబడ్డాయి. కొన్ని గదులు పూర్తిగా నిర్మించబడలేదు. కాలక్రమంలో ఈ గదుల ముందు భాగము ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జీర్ణమయి కూలిపోయింది.




<u>4 :. మ్రొక్కుబడి స్థూపములు</u> : కొండపై నున్న సమతల ప్రదేశంలో వివిధ కాలాలలో, వివిధ ఆకృతులలో నిర్మితమైన సుమారు అరవై మ్రొక్కుబడి స్థూపాలున్నాయి. వీని నిర్మాణంలో వైవిధ్యం కనిపిస్తుంది.ఇవి రాళ్లతో లేదా ఇటుకలతో కట్టిన పీఠములపై నిర్మించబడ్డాయి. వీని మధ్య గజపృష్ఠాకృతిలో, వలయాకృతిలో కట్టిన మ్రొక్కుబడి చైత్యగృహములుకూడ యున్నవి.




<u>5 :. రాతితో కట్టిన స్థూపము</u> : క్రీ.పూ. 2 వ శతాబ్దము నకు చెందిన ఈ స్థూపము ఉపరితలమంతయు రాతిఫలకాలచే కప్పబడియున్నది. క్రీ.శ.19 వా శతాబ్దపు అంతమున దీనిలో కొంత భాగమునందు త్రవ్వకములు జరిపినారు.అంతకుమునుపే ఇవి నిధిశోధకులబారినపడి నాశనమైనవి.దీని గుమ్మటము ఎత్తు2.62 మీ. కలిగి,4.88. మీ.వ్యాసము కలిగియున్నది.ఇది వలయాకారపు పీఠముపై నిర్మించబడినది.ఇచ్చటిత్రవ్వకములలో ఒక ధాతుపేటిక లభించినది.




6 : శిధిలమండపము : ఇది ప్రస్తుతం నాలుగు విరిగిన స్తంభములతో నామమాత్రంగా నున్న కట్టడము.ఇది పూర్వం అనేక స్తంభములతో నున్న విశాలమైన బౌద్ధ భిక్షువుల సమావేశమందిరము.ఇచ్చట లభించిన శిలాస్తంభ శాశనములందు ఈ మండపము ఉనికిని గూర్చి,క్రీ.పూ.1-5 శతాబ్దముల వరకు చేయబడినదానములగూర్చి వివరణ యున్నది.శిధిలముగాకమునుపు ఈ కట్టడము 56 అడుగుల పొడవు, 34 అడుగుల వెడల్పు యుండి తూర్పు,పడమర దిశలో నుండి ద్వారములు కలిగియుండినది.




<u>7 : ఇటుకలతో నిర్మించిన చైత్యగృహము</u> : ఈ విశాల చైత్యగృహము యొక్క కొంత భాగము క్రీ.శ.19 .శతాబ్దాంతమున త్రవ్వివెలికి తీసినారు.ఇది గజపృష్ఠాకారంలో17.60 మీ. పొడవు ,4.42.మీ. వెడల్పు కలిగియున్నది.దీని గోడ1.32 .మీ.ఎత్తు వరకు లభించినది.దీని ప్రవేశద్వారమునకు ఇరువైపులా నున్న దేవకోష్ఠములందు బుద్ధుని, బోధిశత్వుని ప్రతిమలు ఉండవచ్చును.దీని అలంక్రృత అధిష్ఠానము నాసిక్,కార్లె గుహల అధిష్ఠానమును పోలి యున్నది.



8 : ఇటుకలతో నిర్మించిన వృత్తాకార స్థూప చైత్యము : ఇది కూడా క్రీ.పూ.3-2 శతాబ్దమునకు చెందిన కొండ తూర్పు చివరన ఎత్తైన సమతల ప్రదేశమున నిర్మితమైయున్నది.ఈ సమతల ప్రదేశమును చేరుకున్న మెట్లు వరుస క్రీ.పూ.2-1 శతాబ్దము నకు చెందిన శాశనము ద్వారా ఒక ఉపాసికి కట్టించెనని తెలియును. ఈ చైత్యగ్రృహము 11 మీ.వ్యాసము కలిగి 8 సెం.మీ. ఎత్తుగల గోడ కలిగి యున్నది.ఈ గోడ మందము2.14 మీ.గ యున్నది. దీనియందు స్థూపము నిర్మితమైయున్నది.స్థూపముచుట్టూ 1.8. మీ. వెడల్పు గల ప్రదక్షిణా పథము కలదు.


GPS Map Camera
Jeelakarragudem, Andhra Pradesh, India
249J+RMJ, Jeelakarragudem, Andhra Pradesh 534449, India
Lat 17.019643°
Long 81.131567°
20/12/21 01:35 PM
Google


తెలుగు విభాగం
GPS Map Camera
Jeelakarragudem, Andhra Pradesh, India
Approach Rd for Buddist Caves, Jeelakarragudem, Andhra Pradesh 534449, India
Lat 17.018714°
Long 81.129473°
20/12/21 02:01 PM
Google